
# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జగదేవపూర్ నూతన పాలకవర్గాన్ని శాలువాతో ఘన సన్మానం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కార్యాలయంలో జగదేవపూర్ గ్రామ నూతన పాలకవర్గాన్ని జగదేవపూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి మండల అధ్యక్షుడు ఎర్రగుంట వేణుగోపాల్ పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు కందుల బాల్ రాజు ఉప అధ్యక్షుడు బడేంగుల బాల్ నర్సయ్య కోశాధికారి మహేశుని యాదగిరి ప్రధాన కార్యదర్శి దండే యాదగిరి కలిసి గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గడ్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల మతం భేదం లేకుండా పార్టీలకతీతంగా అందరూ సమానులే అని పేర్కొన్నారు. గ్రామ నూతన సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ పాలకవర్గం వార్డు సభ్యులు ప్రజలతో మమేకమై పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దండే వేణు దండే పేర్ల సత్తయ్య పేర్ల నర్సింలు పేర్ల లక్ష్మి నారాయణ నారా వేణుగోపాల్ వార్డు సభ్యులు ఎండి ఇస్మాయిల్ శ్రీలత రామచంద్రం బచ్చలి భాస్కర్ మచ్చ బాబు మంజుల బాల నర్సయ్య దండే వెంకటేష్ కొత్త మధుసూదన్ రెడ్డి విష్ణు ప్రియ మల్లేశం బత్తిని శ్రీనివాస్ కొంపల్లి నర్సింలు సుంకు కుమార్ పేర్ల వెంకటేశం జిల్లా ఆంజనేయులు దాచారం కనకయ్య దండే భాస్కర్ దండే రవి పద్మశాలి లు తదితరులు పాల్గొన్నారు.



# గాడ్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

**సిద్దిపేట 18**




కరుణామయుడైన యేసయ్య ఈ లోకంలో మానవుడిగా జన్మించి మనుషులలో ఒకరిగా ఉండి నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించండి అని అందరికీ ప్రేమ తత్వాన్ని బోధించిన ప్రేమ మూర్తి యేసయ్య అని గాడ్ విజన్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ దోమకొండ సాగర్ అన్నాడు యేసయ్య జన్మదినం పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ సెలబ్రేషన్ లో భాగంగా గురువారం సిద్దిపేట బాలాజీ నగర్ గాస్పల్ చర్చ్ వారు నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో గాడ్ విజన్ ట్రస్ట్ వారు పాల్గొని యేసయ్య ప్రేమను స్ఫూర్తిగా తీసుకొని బీద మహిళలకు చీరలు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ దేవాది దేవుడు పరమును వీడి భూలోకంలో మానవుడిగా జన్మించి మనుషులలో ఒకరిగా ఉండి మానవులలో ప్రేమ తత్వాన్ని బోధించిన మమతమూర్తి ఏసుక్రీస్తు లోకంలో ఉన్న ప్రజలందరూ ఆ ప్రేమతో కలిసి నిలిచి మెలగాలి యేసయ్య దీవెనలు ప్రజలందరి పైన ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గాడ్ విజన్ ట్రస్ట్ సభ్యులు బి ఏ పాల్ అబ్రహాము ఆశీర్వాదం మత్తయ్య ఆనంద్ స్వరూప తదితరులు పాల్గొన్నారు

# కులం మతం భేదం లేకుండా జై భీమ్ యూత్ ఆర్థిక సహాయం

- **మృతుడి కుటుంబానికి జై భీమ్ యూత్ 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన అన్నెమైన బిక్షపతి కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. బాధిత నిరుపేద మృతుడి కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేయటం జరిగింది. మృతుడి కుటుంబాన్ని మనోధైర్యాన్ని చెప్పి భాధితకుటుంబానికి 50 కిలోల బియ్యం కుటుంబ సభ్యులకు సహాయం చేయటం జరిగింది. జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆకారం మహేందర్ మాట్లాడుతూ దౌలాపూర్ గ్రామ నిరుపేద కుటుంబాలకు కుల మత బేధం లేకుండా ఎల్లపుడూ మా జై భీమ్ యూత్ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశపురం రాజు (జే యల్ యం) ముక్కెర సురేష్, ముక్కెర శేఖర్,ఆకారం వంశీ తిర్మలాపూరం తిరుపతి ఐలపురం స్వామి ముక్కెర గిరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేము అంత బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం

- **తిగుల్ ఎస్ సి సెల్ నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి:**


జగదేవపూర్ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం అని తిగుల్ ఎస్ సి సెల్ నాయకులు అన్నారు. గురువారం మండలం తిగుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మేము అందరం బిఆర్ఎస్ పార్టీ లోనే కొనసాగుతామని స్పష్టం చేశారు. ఒక్కరు ఇద్దరు పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టం లేదని అన్నారు ఒక్కరు వెళ్ళితే మరొక్కరిని తయారుచేస్తామని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీ ఆర్ యస్ రెబల్ అభ్యర్థికి మద్దతుగా పని చేశాము కానీ ఇతర పార్టీలోకి వెళ్లలేదని స్వతంత్ర అభ్యర్థి పార్టీ మారితే వ్యక్తి కోసం మేము పార్టీ మారె ప్రసక్తేలేదన్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయాని తెలిపారు. రేపటి ఎంపీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరుగుతాయాని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ యస్ గ్రామ అధ్యక్షులు ఉపసర్పంచ్ నాగేల్లి శ్రీనివాస్ రెడ్డి గజ్వేల్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి పాక్స్ డైరెక్టర్ కామల్ల భూమయ్య వార్డు సభ్యులు బొక్కల మల్లేశం కరుణాకర్ రెడ్డి చేబర్తి వెంకట్ జంగని ప్రసాద్ నర్సాపురం సురేష్ ఐలాపురం కార్తీక్ జంగని శ్రీకాంత్ సర్దాగాని శ్రీకాంత్ నర్సాపురం కనకాస్వామి జంగని బాబు జంగని మురళి ఇంజ మహేష్ ఇదామ్ పురం కరుణాకర్ చేబర్తి నాగభూషణం చేబర్తి అయోధ్య ఎల్లం బాల్ నర్సిములు సాయిలు సంతోష్ తేజ శరత్ పాపమోళ్ల నరేష్ జంగని రవి తదితరులు పాల్గొన్నారు.



# రోబోటిక్ సర్జరీ లో అగ్రస్థానంలో యశోద హాస్పిటల్స్..

- **ఒక్క ఏడాదిలోనే వెయ్యికి పైగా సంక్లిష్టమైన రోబోటిక్ సర్జరీలు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 18 ( సిద్దిపేట పవర్):**




యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ తెలుగు రాష్ట్రాల వైద్య రంగంలో చారిత్రాత్మక ఘనతను సాధించింది. కేవలం ఒక్క సంవత్సరంలోనే 1,000కు పైగా అత్యంత సంక్లిష్టమైన మేజర్ రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా పూర్తిచేసి, అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్సల రంగంలో తన అగ్రస్థానాన్ని మరింత బలపరిచింది. ఈ ఘనతతో తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలు జాతీయ స్థాయిలో ప్రముఖ మెడికల్ కేర్ హబ్‌గా గుర్తింపు పొందుతున్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాదాపూర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రితి రాజ్ పాల్గొన్నారు. యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. రావు, సీనియర్ సర్జన్లు, వైద్యులు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు.డీసీపీ రితి రాజ్ మాట్లాడుతూ, "ఒక్క సంవత్సర కాలంలోనే 1,000కు పైగా విజయవంతమైన మేజర్ రోబోటిక్ సర్జరీలను పూర్తి చేయడం యశోద హాస్పిటల్స్ కే కాదు, హైదరాబాద్ నగరానికీ, తెలంగాణకు, మొత్తం తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం. ఇది కేవలం ఒక సంఖ్య కాదు. వైద్య రంగంలో, ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్సల్లో ఇది ఒక గొప్ప ముందడుగు. అధిక ఖచ్చితత్వం, మెరుగైన భద్రత, తక్కువ నొప్పి, వేగవంతమైన రికవరీ వంటి ప్రయోజనాలను రోగులకు అందిస్తూ యశోద హాస్పిటల్స్ క్లినికల్ ఎక్సలెన్స్ కు నిదర్శనంగా నిలుస్తోంది అని ప్రశంసించారు. యశోద హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. రావు మాట్లాడుతూ...ఈ 1,000కు పైగా రోబోటిక్ సర్జరీల మైలురాయిలో 434 గైనకాలజీ & గైనక్ ఆంకాలజీ శస్త్రచికిత్సలు, 310 జనరల్, GI & HPB విధానాలు, 177 యూరాలజీ సర్జరీలు, 79 థొరాసిక్ సర్జరీలు, అలాగే అత్యంత క్లిష్టమైన హెడ్ & నెక్ రోబోటిక్ విధానాలు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటినీ అత్యున్నత స్థాయి ఖచ్చితత్వంతో, అద్భుతమైన క్లినికల్ ఫలితాలతో నిర్వహించామని వెల్లడించారు.నూతన వైద్య సాంకేతికతలను వేగంగా స్వీకరించి, అత్యున్నత ప్రమాణాలతో అమలు చేయడమే యశోద హాస్పిటల్స్ లక్ష్యమని డాక్టర్ జి.ఎస్. రావు తెలిపారు. ఈ విజయం భారత దేశంలో రోబోటిక్ సర్జరీ రంగంలో యశోద హాస్పిటల్స్‌ను అగ్రగామి సంస్థగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణలో మహిళా రిజర్వేషన్‌పై సుప్రీంకోర్టు సానుకూల స్పందన

- **డాక్టర్ సుభాషిణి గుడిమల్ల**

**సికింద్రాబాద్, డిసెంబర్ 18 ( సిద్దిపేట పవర్ ):**

తెలంగాణ బార్ కౌన్సిల్‌లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా తమ విలువైన సమయాన్ని కేటాయించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నట్లు సీనియర్ న్యాయవాది డాక్టర్ గుడిమల్ల సుభాషిణి తెలిపారు. ఈ అంశంపై గౌరవ సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించడంతో తుది ఉత్తర్వుల కోసం ఆశతో ఎదురుచూస్తున్నామని తెలిపారు.ఈ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా బార్ అసోసియేషన్లు సహకరించాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు వారి బృందాలు అందించిన మద్దతుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విషయాన్ని సుప్రీంకోర్టులో పిటిషన్ ద్వారా ముందుకు తీసుకెళ్లిన ఇంటర్వీనర్ డా. సుభాషిణి గుడిమల్ల మాట్లాడుతూ..మహిళా న్యాయవాదులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఇది కీలక ముందడుగు అని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రీతి, సుమిత్ర, రజిత, శ్రీలత, చైతన్య, చందన, చందన జైన్, అమర్ పాలి, అరుణ కుమారి, రచన, షిరాజ్ ఖాన్, కనకదుర్గ తదితర హైకోర్టు న్యాయవాదులు మద్దతు తెలిపారు



# చేర్యాల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం

**చేర్యాల, డిసెంబర్ 18 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయంత్రం చేర్యాల పట్టణ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన ప్రశాంత్ (35) తన ద్విచక్ర వాహనం పై జనగామ వైపు వెళ్తుండగా, అదే సమయంలో నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి (55),రజిత(45) దంపతులు తమ ద్విచక్ర వాహనం పై చేర్యాల వైపుకు వస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది నవీన్ యాదవ్, లక్ష్మణ్ ల సహాయంతో క్షతగాత్రులను చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# వరంగల్ సీకేఎం ప్రసూతి ఆసుపత్రిలో ఎలుకల బెడద

- **స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్**
- **రామారావు ఇమ్మానేని ఫిర్యాదుతో కేసు నమోదు**

**సికింద్రాబాద్, డిసెంబర్ 18 ( సిద్దిపేట పవర్ ):**

చందా కాంత మెమోరియల్ (సీకేఎం) ప్రభుత్వ ప్రసూతి శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఎలుకలు స్వేచ్ఛగా తిరుగుతున్న ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (టీజీ ఎస్హెచ్ఆర్సీ) సీరియస్ అయింది. ఇంక్యుబేటర్ వార్డు సహా ప్రసూతి, పిల్లల వార్డుల్లో ఎలుకలు తిరుగుతున్న దృశ్యాల వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మానవ హక్కుల ఉల్లంఘనగా గుర్తించి కేసు నమోదు చేసింది.సిటీకి చెందిన ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మానేని ఫిర్యాదుతో హెచ్ఆర్సీ కేసు నెం.3786/36/31/2025గా నమోదు అయింది. ఎలుకల బెడద వల్ల నవజాత శిశువులు, కొత్త తల్లులు గాయపడుతున్నారని, ఆసుపత్రి భద్రతపరిశుభ్రతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చోంగ్తు ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలని, హౌస్‌కీపింగ్, పారిశుధ్యం, భద్రత, తెగులు నియంత్రణకు నియమిత ప్రైవేట్ ఏజెన్సీల నిర్లక్ష్యాన్ని పరిశీలించాలని, బాధితులకు తక్షణ వైద్యసేవలతో పాటు పరిహారం చెల్లించాలని కమిషన్‌ను కోరారు.



# మండల నూతన విద్యాధికారిగా నరేందర్

**చేర్యాల, డిసెంబర్ 18 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న నరేందర్ ను చేర్యాల మండల ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని, విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.. ఆయనకు స్వాగతం పలికిన చేర్యాల మండల ఉపాధ్యాయ బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..ఇంతకుముందు ఇక్కడ పని చేసిన రచ్చ కిష్టయ్య పదవీ విరమణ పొందిన విషయం అందరికీ తెలిసిందే..

